

పార్కులను ఆధునికీకరిస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు సిటీ నియోజక వర్గంలోని అన్ని పార్కులను ఆధునికరిస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. 11 వ డివిజన్ లో 50 లక్షలతో ఆధునీకరించిన చెరుకుతోట పార్కును నగర కమిషనర్ నందన్ తదితరులతో కలిసి ప్రారంభించారు. సిటీలో 50 పార్కులు ఆధునీకరిస్తున్నామని ఇప్పటికే 30 పార్కులు ప్రారంభించామని తెలిపారు. రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ ఇచ్చేందుకు ఎన్టీఆర్ సుజల సుధార ప్రారంభించామన్నారు. సంగం బ్యారేజ్ నుంచి నీటిని తరలించేందుకు 550 కోట్లతో చేపట్టిన మంచి నీటి పథకాన్ని గత ప్రభుత్వం అటకెక్కించిందని ఆరోపించారు. రూ.550 కోట్లతో ప్రారంభించి 80 శాతం పూర్తయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిలిపేశారని అన్నారు. సిటీలో 30 వేల కుటుంబాలకు ఆరు లక్షల లీటర్ల మినరల్ వాటర్ అందిస్తామని తెలిపారు.

పార్కును ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

ఐక్య పోరాటాలకు సిద్ధం కండి

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం

నూతన కమిటీకి ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు, ట్రెజరర్

ప్రజాశక్తి -నెల్లూరు

అంగన్‌వాడీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం పిలుపునిచ్చారు. శుక్రవారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలోని జక్కా వెంకయ్య మెమోరియల్ హాల్ లో జరిగిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర మహాసభలో ఆమె మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించేందుకు లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. అంగన్వాడీలు 50 సంవత్సరాల నుండి గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు తక్కువ వేతనాలతో సేవలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులనే కారణం చూపి ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా చేయడం సరైన చర్య కాదని అన్నారు. వీరికి వెంటనే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, గత ప్రభుత్వ సమ్మె సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నింటిని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాప్ ల పేరుతో అంగన్వాడీలపై పని భారం పెంచే పద్ధతిని కేంద్ర ప్రభుత్వాలు ఉపసంహరించు కోవాలన్నారు. గ్రాట్యుటీ జీఓ మార్పు చేయాలని, బాల సంజీవని యాప్ లో మార్పులు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, రైల్వే, స్టీల్, బ్యాంక్, విద్యుత్, ఇన్సూరెన్స్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ విధానాలు ఆపాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ పెంచి 200 రోజుల పని దినాలు, రోజుకు 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 25 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్ష కార్యదర్శులుగా బి.రజని, ఏ కామాక్షి, ట్రెజరర్ గా ఏ.మల్లెమ్మ ఎన్నికైనారు. ఈ మహాసభలో సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుజాతమ్మ ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ, ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు కె. పద్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు

ఫిట్నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రయివేటు విద్యాసంస్థల వాహనాల ఫిట్నెస్ వాహనాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్.టి.ఒ. కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు టి.విక్రమ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల వాహనాల్లో తగినటువంటి జాగ్రత్తలు ఏవి కూడా పాటించకుండా తమ ఇష్టానుసారంగా వాహనాలు నడపటం సరికాదన్నారు. కనీసం ఈ వాహనాలు నడిపేటువంటి డ్రైవర్లు కూడా సరైనటువంటి అనుభవం లేనటువంటి వారిని నియమిస్తున్నారు. అలాగే వాహనాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏవి కూడా పాటించకుండా సంఖ్యకు మించి విద్యార్థుల్ని వాహనాలలో ఎక్కిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో నారాయణ,శ్రీ చైతన్య,శ్రీనికేతన్,శ్రీ సత్యసాయి, హిమాలయ మొదలైన పాఠశాల వాహనాలు పలు ప్రమాదాలు జరిగాయన్నారు. ఇప్పటికైనా ఈ విధమైనటువంటి ఘటనలు మరలా ఎప్పుడూ జరగకుండా ఉండేందుకు వెంటనే ప్రయివేటు పాఠశాలల వాహనాలను తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ లేనటువంటి వాహనాలను వెంటనే సీజ్ చేయాలని కోరారు.

లోకేష్‌ను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

మంత్రి నారా లోకేష్‌ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ ఏడాదిలో నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియచేశారు. భవిష్యత్తులో కందుకూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు.కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

విఎస్‌యులో జాబ్ మేళా

438 మంది ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సర్వేపల్లి నియోజకవర్గంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సోమిరెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా చేపట్టిన జాబ్ మేళాకు నియోజకవర్గం నుంచి 1403 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో రాష్ట్రానికి పూర్వవైభవం విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడుతోనే ఇది సాధ్యం అన్నారు. మొదటి విడతలో 438 మంది ఉద్యోగాలకు ఎంపిక..షార్ట్ లిస్ట్ లో మరో 106 మంది ఉన్నారన్నారు. త్వరలోనే మనుబోలులో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, యూనివర్సిటీ సహకారంతో సోమిరెడ్డి ఫౌండేషన్ చేపట్టిన జాబ్ మేళా విజయవంతం కావడం ఆనందంగా

సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

ఉందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 34 కంపెనీలు ముందుకు రావడం సంతోషమన్నారు. ప్రస్తుతం అవకాశం రాని వారికి కూడా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సోమిరెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగంలో చేరితే యువత జీవితం మారిపోయినట్టే అన్నారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, జాబ్ మేళాలతో రాష్ట్రానికి మళ్లీ పూర్వవైభవం వచ్చిందన్నారు.కార్యక్రమంలో టిడిపి యువనాయకులు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సోమిరెడ్డి శృతి ఉద్యోగం పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

అంగన్‌వాడీలకు 26రూ.వేలు జీతం ఇవ్వాలి

ప్రజాశక్తి - లింగసముద్రం

అంగన్వాడీలపై సాధికార సర్వేలో నమోదైన ప్రభుత్వ ఉద్యోగి రూ.12వేలు జీతం అనే అంశాలను తొలగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడి పెదపవని సెక్టార్ మీటింగు చిన్న పవని గ్రామంలో జరిగింది.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అన్ని రకాల యాప్ లను రద్దుచేసి, ఒకే యాప్ కింద తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ, జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెలో భాగంగా పెద్దపవని సెక్టార్ లో ఉన్నటువంటి అంగన్వాడీ సెంటర్లో మూసివేసి నిరసన వ్యక్తం చేయాలని కోరారు. అనంతరం 9 మందితో నూతన కమిటీ

మాట్లాడుతున్న సిఐటియు
జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

ఏర్పడింది. అధ్యక్షులుగా ఎస్. రమణ, కార్యదర్శిగా పి.శైలజ, కమిటీ సభ్యులుగా కే.సుభాషిణి, ఎం.మమతా, ఏ.విద్యావతి, ఎస్.సుజాత, డి. విజయ్ కుమారి,మౌనిక, టి.రేవతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిఐటియు గుడ్లూరు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, ఏ.జ్యోతి, జి శ్యామల, శంషాద్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ విద్యుత్ అవసరాల కోసం ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఆదర్శంగా 30 కెడబ్ల్యు సామర్థ్యం ఉన్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ప్రారంభించామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో రూ.6.75 లక్షల రూపాయలు వెచ్చించి ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు.ప్రతి నెలా విద్యుత్ ఛార్జీలు 80 శాతం సుమారు రూ.40,000/- తగ్గి ఏడాదికి రూ.5,00,000/-లు ఆదా అవుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలోని ప్రభుత్వ కార్యాలయములో తప్పని సరిగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును ఏర్పాటు చేయాలన్నారు. ఏమైనా సందేహాలుంటే మండల స్థాయిలో విద్యుత్ శాఖ అధికారులను లేక జిల్లా స్థాయిలో పర్యవేక్షక

ప్లాంటును ప్రారంభిస్తున్న దృశ్యం

ఇంజినీరు, విద్యుత్ శాఖ వారిని సంప్రదించాలన్నారు.ఈ సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోనుటకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. కార్యక్రమములో జిల్లా ప్రజా పరిషత్ సిఇఒ జె. మోహన్ రావు, పరిపాలనాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు

ఆటో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాశక్తి -నెల్లూరు

ఆటో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా కార్య దర్శి టివివి ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఆటో కార్మిక సంఘం (సిఐటియు) రూరల్ 4వ మహాసభ వేదాయపాలెం, మన్సూర్ భవన్ లో కె. శ్యామ్ సన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా టివివి ప్రసాద్, మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేసే సంఘం సిఐటియు మాత్రమే అన్నారు. ఈ చలానాల పేరుతో ప్రభుత్వం టార్గెట్లు ఇచ్చి

పోలీసులు ద్వారా వేలాది రూపాయలు వసూలు చేస్తుందన్నారు. ఇది అంత మంచిది కాదన్నారు. జీవో నెంబర్ 21 కారణంగా ఆర్‌టిఏ రంగంలో అన్ని రకాల ఫీజులు పెరిగాయన్నారు. దీని వలన ఆటో కార్మికులపై పెను భారాలు మోపిందన్నారు. ఎఫ్సీలు, డ్రైవింగ్ లైసెన్సులు సంబంధించి సెన్సార్ ట్రాకింగ్ సిస్టం తీసుకువచ్చి కార్మికులను పూర్తిగా ఇబ్బందులు గురి చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ఆటో కార్మికులంతా ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం 21 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.

నూతన కమిటీ

గౌరవ అధ్యక్షులు, పులిమి నరసింహారెడ్డి, అధ్యక్ష కార్యదర్శులుగా కె. పెంచలయ్య, డి. లవన్ కుమార్, ఆఫీస్ బేరర్స్ గా కె. శ్యామ్ సన్, ఎస్.కె షానవాజ్, ముని, .ఎస్.డి హమీద్, జావీద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజా, సురేష్, సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కే. పెంచల నరసయ్య, సిఐటియు నాయకులు ఎం. సుధాకర్, ఎస్. కే. ఖాజావలి, సంపత్ కుమార్, సతీష్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సన్మానం

పజాశక్తి-కందుకూరు:జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో అట్టహాసంగా బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లిన 11 మంది ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సేవలను గుర్తు చేసుకుని అభినందించారు.గతంలో కందుకూరు పాఠశాల ప్రగతికి వారు చేసిన కృషి, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం వేసిన తీరు ఎంతో అభినందనీయమన్నారు. వారి బోధన కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాలేదు, విద్యార్థులందరికీ జీవిత విలువలను నేర్పిందన్నారు. పాఠశాల అభివృద్ధిలో వారి పాత్ర, కృషి వెలకట్టలేనివన్నారు. ఈ సందర్భంగా, పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలు బహూకరించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని సన్మానించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం పాల్గొని, బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలను గొప్పగా కీర్తించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం రమణయ్య, స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు కోరారు.

వికలాంగుల్లో ఆత్మ విశ్వాసం కలిగించాలి

ప్రజాశక్తి- కందుకూరు: వికలాంగుల్లో ఆత్మ విశ్వాసం కలిగించాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీపూజ అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద ఓ సేవా సంస్థ నిర్వాహకులు చన్నా రామాజనేయులు ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్లను, వినికిడి మిషన్ లు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీపూజ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీపూజ మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వాలు

అనేక కార్యక్రమాల ద్వారా వారికి తోడుగా ఉంటుందన్నారు. వికలాంగులపై మనం చూపించాల్సింది జాలి కాదని వారిలో ఆత్మవిశ్వాసం పెంచి వారిలో ఉన్న భయాన్ని, అధైర్యాన్ని తొలగించాలన్నారు. వారిలో ధైర్యాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ వారితో మలచుకోవాలన్నారు. ఇంతటి మంచి కార్యక్రమంలో తనను భాగస్వాములను చేసినందుకు రామాంజనేయులుకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సబ్ కలెక్టర్ శ్రీపూజ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్ఐ శివ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సేవా కార్యక్రమం చేయాలని ఉంటుందని కానీ సేవా కార్యక్రమం అందరూ చేయలేరని అయితే కొంతమంది దఢ సంకల్పంతో సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతున్నారని వారిని ప్రతి ఒక్కరు అభినందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, పబ్బిశెట్టి వరదరాజ,ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కోటా కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొటారి నిర్మలకు పిహెచ్‌డి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు సంతపేటకు చెందిన విద్యార్థిని కొటారి నిర్మలకు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ లో పి హెచ్ డి పట్టా లభించిందని పరీక్షల కంట్రోలర్ డా: రాజామాణిక్యం ప్రకటించారు. లిసమ్ స్టడీస్ అన్ అథంటికేషన్ అండ్ ప్రైవసీ ఇష్యూస్ ఫర్ మెడికల్ డేటా ఇన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్కులి అనే అంశం పై అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. ఉషారాణి పర్యవేక్షణలో పరిశోధన చేసి థీసిస్‌ను యూనివర్సిటీ వారికి సమర్పించారని తెలిపారు.

పేదపిల్లలకు డిజిటల్ విద్య

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: పేద పిల్లలకు త్వరలో డిజిటల్ విద్యను అందిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాన వీధులను శుభ్రపరచేందుకు మ్యాన్యువల్ స్వీపింగ్‌కు స్వస్తి పలికి మిషన్ వాహనాలపై దృష్టి పెడుతున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. 7వ డివిజన్ స్టోన్ హౌస్ పేటలో స్వీపింగ్ మిషన్ వాహనాలను మంత్రి నగర కమిషనర్ నందన్ తో కలిసి ప్రారంభించారు. కోటి పదిలక్షల విలువ కలిగిన స్వీపింగ్ మిషన్ వాహనాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అందించిందని స్వీపింగ్ మిషన్ వాహనాల సంఖ్య 28కి చేరాయన్నారు. అనంతరం బీవీఎస్ మున్సిపల్ హై స్కూల్ ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని అన్నారు. మూతపడ్డ విఆర్‌సిని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశామన్నారు. పేదపిల్లలకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన కోర్టు కేసులను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. అనుమతులను మీరి నిర్మించిన భవనాలకు ఛార్జిషీట్లు దాఖలు చేసి అన్ని వివరాలను పొందుపరచాలని అన్నారు. కోర్టు సమన్లను అక్రమ భవన యజమానులకు స్వయంగా అందజేయాలని ఆదేశించారు. గ్రీవెన్స్ లో అందుకున్న సమస్యలకు నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలు అందించాలన్నారు. పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా పర్యవేక్షించాలని, అడ్వర్టైజ్మెంట్ బోర్డులకు పన్నులు విధించాలని ఆదేశించారు. ఫ్లెక్సీలు, పోస్టర్ల ఏర్పాటు కు కార్పొరేషన్ అనుమతి తప్పనిసరి అని అన్నారు. సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి - లింగసముద్రం: చిన్నపవని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు(మెయిన్)గ్రామ సర్పంచ్ దామా సీతారామయ్య రూ.20వేలు విలువచేసే బీరువాను బహూకరించారు. శుక్రవారం బీరువాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడికొండ ప్రసాదరావుకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు బీరువా కావాలని సర్పంచ్‌ని అడిగిన వెంటనే స్పందించి తాను పాఠశాలకు బీరువానిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ సీతా రామయ్య పాఠశాలకు బీరువా ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సీతారామయ్యను ఉపాధ్యాయులు, గ్రామస్తులు, అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.

మెడికవర్‌లో అధునాతన వైద్య పరికరాలు

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరులోని మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్‌లో కేవలం 5 నిముషాల్లోనే కేన్సర్ ను నిర్ధారించే అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని హాస్పిటల్ న్యూక్లియర్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ జీపాళెం సాయి మౌళిక తెలిపారు. దక్షిణ ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో ఎక్కడా లేనిస్కాన్ ఒక్క మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ లోనే అందుబాటులో ఉందన్నారు. కేన్సర్ నిర్ధారణ, తర్వాత చికిత్సల్లో పిఇటి సిటి స్కాన్ ఒక విప్లవాత్మక సాధనమని ఆమె కొనియాడారు.

మైనింగ్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-సైదాపురం: మండలంలో లీజులు ముగిసిన మైన్ లో గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేవని మాజీ జెడ్‌పిటిసి పొట్టేళ్ల శిరీష ఆర్‌డిఒకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుమేరకు నెల్లూరు ఆర్‌డిఒ నాగ సంతోషి శుక్రవారం సర్వే తనిఖీలు నిర్వహించారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం షెహబాజ్ దాత సహాయంతో కందుకూరులో వృద్ధులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు

నేత్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: తాను మరణించిన అనంతరం నేత్రదానంతో వేరొక జీవితంలో వెలుగులు నింపారు నెల్లూరుకు చెందిన సాధా అశోక్(27) శెట్టిగుంట రోడ్డు కు చెందిన అశోక్ ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతు మృతి చెందాడు. ఆయన నేత్రాలను కుటుంబసభ్యులు సాధ వెంకటేశ్వర్లు, టి.సుమన్, ఎ.ప్రదీప్ చంద్రారెడ్డి అంగీకారంతో ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ నేత్రాలను సేకరించి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అందజేశారు. కుటుంబసభ్యులకి సర్టిఫికెట్‌ను అందజేశారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు

మేజర్ పంచాయతీ లోని పారిశుధ్య కార్మికులు వారి సమస్యలను పరిష్కరించాలని ముత్తుకూరు ఎంపిడి, డిఎల్‌పిఒలకు వినతిపత్రాలు సమర్పించారు.సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ ముత్తుకూరు మేజర్ గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులు గత 10 సంవత్సరాల నుండి వివిధ రకాలైన పనులు చేస్తూ ఉన్నారన్నారు. వారికి మే జీతాలు ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. కూడా పూర్తవుతుందన్నారు. అధికారులను జీతాలు ఇవ్వాలని అడిగితే సరైన సమాధానం లేకపోవడంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారు వెంటనే స్పందించి సంబంధిత పంచాయతీ సెక్రటరీలను పిలిచి వారికి రావాల్సిన జీతాలు వెంటనే ఇవ్వాలని కోరారు.ముత్తుకూరు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నేరుగా డబ్బులు ఇవ్వకుండా వారికి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యుల అంకయ్య

ప్రతి నెలా బ్యాంక్ అకౌంట్లో జమ చేయాలన్నారు. రికార్డు మెయిన్‌టైన్ చేయాలని, వారికి యూనిఫామ్స్, బ్లౌజులు, మాస్కులు, సబ్బులు, నూనె అందించాలన్నారు. నెలలో ఆదివారాలు సెలవులు ఇవ్వాలని కోరారు.పారిశుధ్య కార్మికులపై కాంట్రాక్టర్ల పెత్తనం ఉండకూడదన్నారు. పంచాయతీ కార్యదర్శులు మాత్రమే పారిశుధ్య కార్మికుల ద్వారా పని చేయించాలని డిఎల్‌పిఒ కార్మికులకు హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నక్క మురళి, బండ్ల ఆనందరావు, రాగయ్య, రాజా, రాజశేఖర్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వెంకయ్య పాల్గొన్నారు.

9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు

ఆటో కార్మిక సంఘం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, వేదాయపాలెం సెంటర్, శ్రీనివాస్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కార్యదర్శి కే. పెంచల నరసయ్య మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాసే విధంగా, పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు, పోరాడే హక్కు లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం. సుధాకర్, పి. నర్సింహారెడ్డి, సురేష్, లవన్ కుమార్, ప్రదీప్, పెంచలయ్య, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ట్రై సైకిళ్లుపంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే మిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వివరించారు. శుక్రవారం కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలకు చెందిన ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందజేశారు. నెల్లూరులోని విపిఆర్ నివాసంలో కోవూరు హరిజనవాడకు చెందిన హరి ప్రసాద్‌కు, రూరల్ నియోజకవర్గం కోడూరుపాడుకు చెందిన హరి కృష్ణ అనే వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందజేశారు. ఈ సందర్భంగా ట్రై సైకిళ్ల

అందుకున్న దివ్యాంగులతో ప్రశాంతమ్మ కొద్దిసేపు మాట్లాడారు. ట్రై సైకిల్ ఉపయోగించే విధానంపై వారికి వివరించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ట్రై సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని నియమించాలి

అర్జీనిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఉప్పలపాడు హై స్కూల్లో ఉర్దూ ఎస్‌జిటి ఉపాధ్యాయ పోస్టు నియమించాలని కోరుతూ స్కూల్ విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు సంతకాలు చేసిన వినతిపత్రంను ఎంఇఒ-2 ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అంజుబాషా మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామంలో ఉండే ఉర్దూ స్కూల్లో 3, 4, 5 తరగతుల విద్యార్థులను హై స్కూల్లో విలీనం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం మూడు ఎస్‌జిటి తెలుగు ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే ఉన్నాయని ఉర్దూ భాషను బోధించడానికి ఉపాధ్యాయుడు లేరని దాని వల్ల ఉర్దూ స్కూల్ నుండి వెళ్లిన విద్యార్థులకు ఉర్దూభాషా నేర్పించే వారు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండల, జిల్లా విద్యాధికారులు తక్షణమే స్పందించి ఉర్దూ ఎస్‌జిటి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, రసూల్ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి ఎంఎల్‌ఎ దగుమాటి క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును రూ.1,25,098 లబ్ధిదారులు అయిన 30వ వార్డుకు చెందిన ఆలేటి మధుకు 30వ వార్డ్ ఇన్‌ఛార్జ్ గాదంశెట్టి వేణుగోపాల్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాజ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో ఆలేటి మధుకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డ్ నాయకులు పెసల పవన్, రాజా సుబ్బారావు, ఇడిముక్కల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. గాదంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి మార్గదర్శనంలో టిడిపి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా దరఖాస్తు చేసిన నెల రోజుల్లోనే చెక్కులు అందజేయడం టిడిపి ప్రభుత్వ తక్షణ స్పందనకు నిదర్శనమన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఎంపిడిఒ పి.ప్రసన్న కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఐవిఆర్‌ఎస్ కాల్స్‌నకు ఎంపిక కాబడిన అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 7 గంటల 30 నిమిషాల వరకు ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి స్వయంగా సందర్శించి, అక్కడ గ్రామంలో ఉన్న డోర్ టు డోర్ కలెక్షన్ సేకరణ పరిశీలించి, ప్రతి ఇంటికి ఐవిఆర్‌ఎస్ కాల్స్ పైన అవగాహన తెలియజేశారు. అంతేకాకుండా అన్ని గ్రామపంచాయతీలో ప్రతిరోజు ఉదయం 10:30 లోపల అన్ని తాగునీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయించి వివరాలను పి.ఆర్.వన్. యాప్‌లో అప్డేట్ చేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరచాలని, ఇంటి పన్నులు స్వయంగా అధికారులే వసూలు చేయాలని, బయట వ్యక్తుల చేత ఇంటి పనులు వసూలు చేయించరాదని, ప్రతి శుక్రవారం రోజు ఫ్రైడే యాక్టివిటీస్‌లో బి ఫోర్, ఆఫ్టర్ శానిటైజేషన్ ఫొటోలను విధిగా వ్యాలిడిటీ పంపాలని తెలియజేశారు. ఇ.ఒ.ఆర్.డి. రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సింహాద్రిరావుకు అభినందనలు

ప్రజాశక్తి-ట్రగుంట : భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు 24న ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ తీసుకున్న సందర్భంగా జిల్లా దళితసంఘాల సభ్యులు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లు సాల్మన్ రాజు మాట్లాడుతూ సింహాద్రి రావు సమాజంలో చేస్తున్న స్వచ్ఛందసేవ ప్రశంసనీయమని హెచ్ఐవి అనాథలను ఆశ్రయం కల్పించి వారికి ఆదరణకేంద్రం ఏర్పాటు చేసి తద్వారా ఎంతోమందికి అన్ని వసతులు ఏర్పాటు చేసి వారిని హక్కున చేర్చుకోవడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో గంగపట్నం సతీష్ ముసలి నరేంద్ర, పొంగుళూరి సుధాకర్, దానం మాల్యాద్రి, ఉసురుపాటి వెంకటరమణయ్య, వేనుగోపాల్, కాకాని యస్వంత్, అంబేద్కర్ ఇండియా మిషన్, మాల పరిరక్షణ వేదిక, అంబేద్కర్ ఆర్మీ తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మన్నే వెంకటరత్నం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-ఉదయగిరి : జై ఆంధ్ర ఎపి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులుగా మన్నే వెంకటరత్నం ఎం.వి.ఆర్ జై ఆంధ్ర అధ్యక్షులు డాక్టర్ బిహెచ్ సుమిత్రానందన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శుక్రవారం అన్నపూర్ణ నగర్‌లో జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రమాణ స్వీకారం చేయించిన డాక్టర్ బిహెచ్ సుమిత్రానందన్‌కు అభినందనలు తెలిపి సంఘం కమిటీ అభివృద్ధికి తమ బాధ్యతగా నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటామన్నారు. గొడుగులూరి మాలకొండరాయుడు, కామేపల్లి వెంకటరత్నం పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర సాయిరామ్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఉదయగిరి : రక్తదానంపై అవగాహన కల్పిస్తూ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సాయిరామ్ గత 50 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తూ సుమారు 1300 కిలోమీటర్లు పూర్తి చేసుకొని ఉదయగిరి చేరుకున్న సందర్భంగా జనసేన నియోజకవర్గ పిఒసి కొట్టే వెంకటేశ్వర్లు మండల నాయకులతో సైకిల్ యాత్ర చేస్తున్న సాయిరామ్‌ను అభినందించి సత్కరించి వారికి శక్తి కోసం బాదం పప్పు, జీడి పప్పు అందజేశారు. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 రోజులుగా నెరువేరామంగా రాష్ట్రవ్యాప్తంగా 1300 కిలోమీటర్లు రక్తదాన అవగాహన యాత్ర చేయడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర, నియోజవర్గ సీనియర్ నాయకులు, నిమ్మలపల్లె రామ చైతన్య, కమతం శీను, వరికుంటపాడు అధ్యక్షుడు రసూల్ పటాన్, జనసేన నాయకులు నాగేళ్ళ పవన్ పాల్గొన్నారు.

ఎరువుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-కావలి : ఇంటింటి నుండి సేకరించిన తడిచెత్తను, విండ్రోస్ విధానం ద్వారా కమీషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రంకురోడ్డులో ఉన్న పాత కంపోస్టు యార్డులో సేంద్రీయ ఎరువుల తయారీ శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.సాయిరాం, అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఓవర్ లోడ్‌తో ఆటోలు నడపొద్దు..

ప్రజాశక్తి బిట్రగుంట : ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో ఆటోలు నడపవద్దని బిట్రగుంట ఎస్ఐ ఎన్.ప్రభాకర్ పేర్కొన్నారు. బిట్రగుంట పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆటో డ్రైవర్లతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించి వారికి తగిన సూచనలను సలహాలను తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని, ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ఓవర్ లోడ్‌తో ఆటోలు నడప రాదని, ప్రతిఒక్క ఆటో డ్రైవర్ యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని, ఆటోకు సరైన పత్రాలు లేని వాహనాలకు, మద్యం సేవించి వాహనాలు నడిపిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆటో డ్రైవర్లకు సూచించమన్నారు.

టిడిపి మండల సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో టిడిపి మండల కమిటీ సమావేశం ఎఎంసి చైర్మన్ అరికట్ల జనార్ధన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిశీలకులు చంద్ర మధుసూదన్ రావు పాల్గొని మాట్లాడుతూ గత ఐదేళ్ళ పాలనలో గాడితప్పిన రాష్ట్రాన్ని టిడిపి ప్రభుత్వం ఏడాది పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్, అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. నూతన మండల కమిటీ ఏర్పడిన తర్వాత మండల సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మండలంలో 10 అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులుగా పాలెం పోలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన కమిటీలు 30లోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల పరిశీలకులు మధుసూదన్ రావు, టిడిపి మండలాధ్యక్షులు గంగాధర్ యాదవ్‌ను నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు కోనంకి శ్రీనివాసులు నాయుడు, బంకా సుబ్బారెడ్డి, పావులూరి వెంకట్రామయ్య, మాజీ మండలాధ్యక్షులు నారాయణ, బూదవాడ, భీమవరం సొసైటీ చైర్మన్లు వెంకటసుబ్బారెడ్డి, చిన్నారెడ్డి, మహిళా నాయకురాలు స్వాతిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి అధికారికి ఉన్నతాధికారుల అండ..

- ఆత్మకూరులో సస్పెన్షన్.. వారంలో పోస్టింగ్..
- ఉన్నత స్థాయి విచారణ జరపాలని రైతుల డిమాండ్

ఆవేదనను వ్యక్తం చేస్తున్న బాధిత రైతు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఏ ప్రభుత్వ శాఖలో అయినా ప్రజలకు ఉద్యోగి అందుబాటులో ఉంటారు. ప్రజా ధనాన్ని వేతనాలుగా తీసుకుంటున్నందుకు ప్రజల పట్ల బాధ్యత కలిగి ఉండాలి. అలా కాకుండా విధి నిర్వహణలో పొరపాటు జరిగితే ఉన్నత అధికారులు సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి. కానీ ఈ ఉద్యోగికి అవేమీ వర్తించవు. ఉన్నత అధికార యంత్రాంగం మొత్తం ఆయని గుప్పెట్లో ఉంటుంది. రాజకీయ నాయకులు ఈ ఉద్యోగికి మిత్రులుగా ఉంటారు. అందుకే నిబంధనలు పాటించకుండా ఉన్నత అధికారులకు రాజకీయ నాయకులకు ముడుపులు ముట్టజెప్పి సస్పెండ్ అయిన వారం రోజుల్లోనే పోస్టింగ్ కలిగి చేసిన ఘనత సదరు విద్యుత్ శాఖ ఉద్యోగికి దక్కింది.

బాధిత రైతుల కథనాల వివరాల మేరకు.. ఆత్మకూరు డివిజన్ విద్యుత్ శాఖలో ఏఈగా పనిచేసిన వి.వెంకటేశ్వర్లుపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఎంతోమంది రైతులు లోకాయుక్తకు సైతం ఫిర్యాదులు చేశారు. జెడి లాంటి ఉన్నతస్థాయి అధికారులకు మరెన్నో ఫిర్యాదులు చేశారు. రైతులకు రావాల్సిన సబ్సిడీ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలించుకుంటూ ఎంతవరకు సంపాదించే అవకాశం ఉందో అంతవరకు రైతుల కడుపులు కొట్టి సంపాదిస్తూ పట్టుబడి సస్పెండ్ అయిన ఘనత ఈ అధికారికి ఉంది. నిజమైన రైతులు ట్రాన్స్‌ఫార్మర్ కోసమో లేక స్తంభాల కోసమో కార్యాలయానికి వస్తే వారిని పదేపదే తిప్పుకుంటూ వారిచేతే "మీకు ఎంత కావాలి మహాప్రభో" మా పంటలు ఎండిపోతున్నాయి ఎంతైనా పర్వాలేదు మాకు పని కావాలి అని" అడిగించుకునే ఘనత ఈ విద్యుత్ ఉద్యోగికి ఉందని రైతులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు డివిజన్ విద్యుత్ శాఖలో అవినీతి కారికి దొరుకుతూ రైతులను ఇబ్బంది పెడుతున్న ఈ అధికారిపై అవినీతి ఆరోపణలు నిరూపణ జరగటంతో ఉన్నత అధికారులు సస్పెండ్ చేయడం కూడా జరిగింది. అయితే ఈ అధికారికి ఉన్నత అధికారుల కరుణాకటాక్షాలు, రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో సస్పెండ్ అయిన వారం రోజులలోనే ఉదయగిరి డివిజన్ విద్యుత్ శాఖలో జేఈగా పోస్టింగ్ వేయించుకోవడం సంచలనంగా మారింది. ఈ అధికారికి ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం వర్తించకపోవడం జిల్లా వ్యాప్తంగా చర్చలకు దారి తీస్తున్నాయి. ఉద్యోగం ఒకచోట నివాసం మరొక చోట ఈయన ప్రత్యేకం అంటూ తోటి ఉద్యోగులే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగం చేసే గ్రామంలో కానీ మండల కేంద్రంలో కానీ నివాసం ఉండాల్సి ఉండగా వెంకటేశ్వర్లు మాత్రం ఎక్కడో ఉంటూ ఎప్పుడో ఒకసారి వస్తూ పోతూ ఉంటారని, ఒకచోట ఉద్యోగం ఒకచోట నివాసం మరొక చోట ఏర్పాటు చేసుకోవడం ఇలాంటి అధికారులకే చెల్లుబాటు అవుతుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాధిత రైతులు తిరుపతి సిఎండి ఫిర్యాదు చేస్తే ఆయన కూడా పట్టించుకోక పోవటం మరింత విశేషంగా మారిందని రైతులు అంటున్నారు. తమ ఫిర్యాదులపై స్పందన ఏమిటి అని రైతులు అడిగితే రైతులతో సిఎండి మాట్లాడుతూ రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఉన్నాయని రాజకీయ నాయకుల మాట కాదని అడుగు ముందుకు వేసే పరిస్థితి తమ డిపార్ట్మెంట్లో లేదని సర్దుకుపోవాలని రైతులకు ఉచిత సలహా ఇవ్వడం ఆశ్చర్యపరిచింది.

ఈ అధికారిపై ఉన్నత స్థాయిలో లోతుగా విచారణ జరిపితే కొన్ని కోట్ల రూపాయలు అవినీతి అవతాక్కు దొరుకుతాయని పత్రపోయిన ఎంతోమంది రైతులకు న్యాయం జరుగుతుందని మర్రిపాడు డివిజన్ రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ అధికారి వద్ది ఉదయగిరి డివిజన్లో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నెలలో కనీసం నాలుగు రోజులు కూడా కుర్చీలో కూర్చున్న దాఖలు లేవని అందుబాటులో లేరంటూ రైతులు ఆరోపిస్తూ విలేకరులు ప్రశ్నించిన కేసులు పెడతానంటూ వారిపై దౌర్జన్యంగా మాట్లాడి బెదిరించడం పరిపాటి. ఆత్మకూరు డివిజన్‌లో ఈ అధికారి ప్రవర్తనకు విసిగిపోయి ఎన్నిసార్లు షోకాజు నోటీసు ఇచ్చిన ఫలితం లేదని సాక్షాత్తు డిఇ చెప్పటం కోసం మెరుపు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో ఎలాంటి విచారణకు సిద్ధపడతారో రైతులు వేచి చూడాల్సి ఉంటుంది.

నూతన కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు టిడిపి జాతీయ కార్యాలయం నుంచి వచ్చిన అబ్జర్వర్ జాఫర్ షరీఫ్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వార్డుల వారీగా నూతన కమిటీల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 04 వార్డు వెంకటసుబ్బయ్య, 14వ వార్డు తోటేటి పెంచలయ్య, 17 వార్డు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, 18వ వార్డు షేక్ అస్లాం, 19వ వార్డు షేక్ ఇస్మాయిల్, 07వ వార్డు సయ్యద్ మల్లిక, 16వ వార్డు షేక్ ఖదీర్, నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరు వెంకటరమణా రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, బిసి నాయకులు, గుండాల బుజ్జిరెడ్డి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య యాదవ్, 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, 02వ వార్డు కౌన్సిలర్ శివకోటిరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ పెంచల య్య, 18వ వార్డు కౌన్సిలర్ గండ్ల వేణు, 05వ వార్డు కౌన్సిలర్ మహబూబ్ భాషా, 1వ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీరాములు, గోరి షబీర్ మతిన్, యూనిట్ ఇన్‌ఛార్జ్ బాలకృష్ణ, యూనిట్ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ మసూద్, అంబటి నాగేశ్వరావు, మున్నా, సయ్యద్, ఆసిఫ్, 04, 14, 17, 18, 19, 07, 16 వార్డుల కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి : ఉపాధి హామీ బకాయిలు వెంటనే ఇవ్వాలని, సంవత్సరంలో రూ.600 రోజు కూలీ, 200 రోజుల పని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 30వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యకాసం రాష్ట్రకమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పి. సీతారామయ్య, మారుపూడి రాధాకృష్ణయ్య, కె.వి.పి.ఎస్. జిల్లా కమిటీ సభ్యులు కే.జాన్ లతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ఎన్.డి.ఎ. సర్కారు వచ్చిన తర్వాత ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈ పథకాన్ని రూ.50వేల కోట్ల బడ్జెట్ కేటాయించి, పటిష్టంగా అమలు చేయాలని కోరారు. తక్షణమే కూలీలకు బకాయిలు చెల్లించాలని, పనిప్రదేశంలో వసతులు కల్పించాలని, సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ.600లు కూలి ఇవ్వాలని పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి పనులు చేపట్టాలని, వారు డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ సెక్టార్ మహాసభ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ సెక్టార్ మహాసభ శుక్రవారం సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా మహిళా సంఘం నాయకులు గౌరవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రత్నయ్య మాట్లాడుతూ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో 42 రోజుల సమ్మె పోరాటం వల్ల అనేక సమస్యలు సాధించామని, మినీ అంగన్ వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా చేసుకోగలిగా మన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వై.సులోచన, కార్యదర్శిగా ఎస్.జయ సుధ, కోశాధికారిగా బి.లక్ష్మీదేవి, మినీ అంగన్‌వాడీగా ఎస్.శైలజా, ఆయాలుగా ఎం.లక్ష్మీదేవీలను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ సెక్టార్ కార్యదర్శి టి.లక్ష్మి, భవన నిర్మాణ కార్మికుల మండల కార్యదర్శి దండు జాన్సన్, అంగన్‌వాడీలుపాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి

స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే నష్టాలను వివరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లకు కరెంట్ స్మార్ట్ మీటర్ బిగించే విధానాన్ని ప్రజలు వ్యతిరేకించాలని శుక్రవారం సిపిఎం నాయకులు 18వ వార్డులో ఇంటింటికి తిరిగి స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే ఇబ్బందులను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంలో కరెంటు ఛార్జీలను 4సార్లు పెంచిందని, ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని, అది చాలక స్మార్ట్ మీటర్లు ఇళ్ళకి బిగించే విధానాన్ని తీసుకొచ్చిందని వీటి ద్వారా ప్రజల నుండి అధికంగా కరెంటు ఛార్జీలు గుంజేందుకు ప్రభుత్వం పూనుకుందన్నారు. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీల పేరుతో సుమారు రూ.16వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు మోపిందని గతంలో స్మార్ట్ మీటర్లవిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ కరెంటు ఛార్జీలు పెంచమని ఎన్నికల హామీ నిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కి ప్రజలపై కరెంటు భారాలు మోపి అదాని లాంటి బడా కార్పొరేటర్ సంస్థలకు లాభాలు చేకూర్చే పనిలో ఉందని ఇది చాలా అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ఛార్జీలు పెంచబోమని ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగింపును మానుకోవాలని ట్రూ అప్ ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించాలని కరెంటు ఛార్జీలపై సిపిఎం చేసే పోరాటంలో ప్రజలు కలిసి రావాలని పోరాటాల ద్వారానే ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-సంగం : సంగం జెడ్‌పి హై స్కూల్‌కు అదే గ్రామానికి చెందిన సమాజ సేవకుడు దాత వేమా మల్లికార్జున రావు, ఆయన కుమారుడు వేమా విక్రమ్ శుక్రవారం కంప్యూటర్‌ను బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.బుజ్జయ్య వినతి మేరకు వారు స్పందించి సుమారు రూ.50వేల విలువ గల కంప్యూటర్‌ను ఆయనకు అందించారు. దాతలను పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు కంప్యూటర్‌ను బహూకరించడం అభినందనీయమన్నారు. పాఠశాలకు సంబంధించిన డేటా ఆన్‌లైన్ చేయడంలో కంప్యూటర్ ఎంతో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాత వేమా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంచికలపాటి మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : సిపిఎం మండల నాయకులు షేక్.సలాం అనారోగ్య కారణంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఆ పార్టీ మొగల్ నిస్సార్ అహ్మద్, సిఐటియు నాయకులు గయాజ్, అస్లాం, దిలియాజ్, కౌలు రైతుసంఘం నాయకులు లక్ష్మీపతి తదితరులు సలాం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ సలాం పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమంలో ప్రతి ధర్నాలోనూ పాల్గొన్నారని, ఆ కుటుంబానికి ఎల్లవేళలా మా అండదండలు ఉంటాయని తెలియజేశారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

పైప్‌లైన్ పనులు చేపడుతున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని వెంగళరావునగర్, బైరాగుల కాలనీలో మునిసిపల్ పైప్‌లైన్ మరమ్మతులకు గురైంది. సదరు పైప్‌లైన్‌ను శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సాయిరాం, అసిస్టెంట్ ఇంజనీర్ టి.వినోద్ కుమార్ పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించారు. సదరు పైప్‌లైన్ నుండి 18వ వార్డు తదితర ప్రాంతాలకు యథావిధిగా ప్రజలకు నీటిని సరఫరా చేశారు. వారివెంట మౌలిక వసతుల కల్పన కార్యదర్శి, టిడిపి వార్డు ఇన్‌ఛార్జి శానం హరి పాల్గొన్నారు.

యూరియా కొరతతో ఇబ్బందులు

యూరియా కోసం వేచిఉన్న రైతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు చెరువు కింద సుమారు 3వేల ఎకరాలకు పైగా నార్లు పోసి ఉన్నారు. ఎకరాకు 3 లేదా 4 కట్టల యూరియా కావాలని రైతులు కోరుతున్నారు. ఆ ప్రకారం ఆత్మకూరు కోసం 12,000 కట్టల యూరియా అవసరం అవుతుంది. 30 లారీల యూరియా ఆత్మకూరు చెరువు కింద వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే అవసరం అవుతుంది. ఇక అనంత సాగరం, ఎఎస్‌పేట మండలాల వారు కూడా ఆత్మకూరు పట్టణానికే వచ్చే సంప్రదాయం ఉంది. అధికారులు సమీక్ష జరిపి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరుతుంది. ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ వారు ముందస్తుగానే యూరియా కొరకు సొమ్ము చెల్లించి ఉన్నారు. కానీ వారికి కేటాయించింది మాత్రం ఇప్పటికీ 8 లారీలు మాత్రమే. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల కార్యదర్శి లక్కు ప్రసాద్ అధికారులను సంప్రదించగా ఆత్మకూరు వ్యవసాయ అధికారి యూరియా రిక్వైర్మెంట్ ఏమీ లేదని తెలిపారన్నారు. సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ మేనేజర్ సొసైటీ సభ్యులైన రైతులకు యూరియా అందించేందుకు ఇబ్బందులు పడుతున్నారని మండల వ్యవసాయ అధికారి సొసైటీ ఆవరణలో వ్యవసాయ అధికారి వారి సిబ్బందిని ఉంచి టోకెన్లు ఇస్తున్నారని ఒక ఎకరాకు ఒక బస్తా ఇస్తున్నారని దానివలన దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులు తగినంత యూరియాను తీసుకొన లేకపోతున్నారని ఏ రోజుకు ఆ రోజు యూరియా వస్తుందని అధికారులు చెబుతున్నారని ఈ విధానాన్ని మార్చుకోవాలని రైతులకు యూరియా తగినంతగా అందించాలని అధికారులను కోరుతున్నారు.

అర్బన్ మార్కెట్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ బస్టాండ్‌లో మెప్మా సి.ఎం.ఎం. హర్షిత ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మాధవి అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెట్‌లో విక్రయానికి శుక్రవారం ఏర్పాటు చేశారు. పలువురు మహిళలు మార్కెట్‌ను సందర్శించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎం.ఎం. హర్షిత, మాధవి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా ఆదుకోవడం కోసమే ఈ మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జనసంచారంలో మార్కెట్‌ను ఉంచితే మహిళలకు వ్యాపారాభివృద్ధి పెరుగుతుందని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మార్కెట్లను ఆత్మకూరులో పలు ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్.పి లు పొదుపు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-విడవలూరు

జిల్లా ఆటో కార్మిక సంఘం 6వ జిల్లా మహాసభలు జూలై 1 మంగళవారం బుచ్చిరెడ్డి పాలెం టౌన్‌లో జరగబోతున్నాయని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా తెలిపారు. మండలంలోని ఊటుకూరు ఆటో జనరల్ బాడీ సమావేశం ఆ స్టాండ్ కే పెంచలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశానికి నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, ఆటో జిల్లా కమిటీ సభ్యులు కొర్రా హరి మాట్లాడుతూ మండలంలోని ఆటో కార్మికులందరూ విధిగా యూనిఫారం ధరించి ఐడెంటి కార్డు వేసుకొని, ఆటో పేపర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు. ప్యాసింజర్లపై గౌరవ, మర్యాదలతో మెలగాలని సూచించారు. మహాసభ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఆటో కార్యదర్శి ఉదయ్ కిషోర్, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కే ముజీబ్, ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, గిరి, తదితరులున్నారు.

వృద్ధులకు రేషన్ అందజేత

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని గ్రామాల్లోని వృద్ధులకు, వికలాంగులకు రేషన్ పంపిణీ ఇంటి దగ్గరే ఇచ్చినట్లు జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం 30వ తేదీ వరకు ఉంటుందన్నారు.

నగరాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి -నెల్లూరు

నగర అభివృద్ధే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం 7వ డివిజన్ స్టోన్ హౌస్ పేటలో రోడ్లను శుభ్రపరిచేందుకు స్వీపింగ్ మిషన్ వాహనాన్ని మంత్రి నారాయణ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోటి వదిలల విలువ కలిగిన స్వీపింగ్ మిషన్ వాహనాన్ని నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా అందజేశామని, దాంతో కార్పొరేషన్‌లో స్వీపింగ్ మిషన్ వాహనాల సంఖ్య 28కి చేరినట్లు మంత్రి చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, హెల్త్ ఆఫీసర్ చైతన్య, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి కోవూరు

కోవూరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో వ్యవసాయ సంచాలకులు జి.అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వ్యవసాయ కార్యాచరణ, ఖరీఫ్ సాగు, ఎరువులు, విత్తనాల నిల్వలపై సమీక్షించారు. విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని, వాటిని ప్రయోగశాలలకు పంపించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని అధికారులను సూచించారు. వరి పంటకు రూ.4,840, వేరుశనగకు రూ.280 ఎకరా ప్రీమియం చెల్లించవలసిన అవసరం ఉందని తెలిపారు. వరి పంటకు ప్రీమియం చెల్లించడానికి చివరి తేదీ ఆగస్టు 15గా, వేరుశనగకు జూలై 31గా ప్రకటించారని తెలిపారు. బీమా నమోదు కోసం రైతులు ఆధార్, భూమి పాసుబుక్, బ్యాంకు పుస్తకం మొదలైనవి, పంట ధృవీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. కౌలు రైతులకు కౌలు అధికార పత్రాలు అందజేయాలని కోరారు. సమావేశంలో శేఖర్, శ్రీహరి, రజని, విజయలక్ష్మి లక్కి అధికారులు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సమ్మె

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్

జూలై 9వ తేదీన దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం పొట్లూరు గ్రామంలో, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సెక్టర్ మీటింగ్ జరిగింది. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గతంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని పోరాటం చేస్తున్న సిబ్బందికి తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 9వ తేదీన గుడ్లూరు లో జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, సెక్టర్ లీడర్, కొమరగిరి సునీత, చేవూరు వరలక్ష్మి, పాటి కృష్ణకుమారి, రమాదేవి, ఈశ్వరమ్మ, ప్రసన్న, మాల కొండమ్మ, పద్మజ, విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు : నగరంలోని అన్ని పార్కులను ఆధునీకరించి అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని 11 వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్‌లో రూ.50 లక్షలతో ఆధునీకరించిన పార్కును చిన్నారుల కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య మంత్రి ప్రారంభించారు. పిల్లలకు చక్కెట్టు పంచి పార్కులో సరదాగా గడిపారు. ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి -నెల్లూరు

అన్నదాత సుఖీభవ పథకానికి అవసరమయ్యే జాయింట్ ఎల్.పి.ఎం (జాయింట్ ల్యాండ్ పార్శిల్ మ్యాప్) పూర్తి చేయుటకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ రెవెన్యూ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లతో రీ సర్వే, డిజిటలైజేషన్, హౌసింగ్, సి సి ఆర్ సి కార్డులు, సిటిజెన్ సర్వీసెస్ తదితర రెవెన్యూ సంబంధిత యాంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఒ ఉదయభాస్కరరావు, కావలి ఆర్డిఒ వంశీకృష్ణ పాల్గొన్నారు.

టిడిపిలో వైసిపి నేతలు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నవీన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శివ ప్రతాప్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీధర్, మల్లారెడ్డి రామా చేసి, తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం రూరల్ టిడిపి కార్యాలయంలో శ్రీనివాసులు రెడ్డి, శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అందరూ కలిసికట్టుగా ఒక్కతాటిపై ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. టిడిపి యువనాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, RANJU SANJU KUMAR (OLD NAME), Resident of D.No.18/4/115, Sikharamvari Street,Near Head Post Office, Nellore - 524001, SPSR Nellore District, A.P hereby declare that I have changed my name as

RANJU

(New Name)

W/o AMBALAL SANJU KUMAR

Henceforth, I will be known as

RANJU

In the Court of the Principal District Judge. Nellore

A.S.No. 4 / 2020

1. Peramana Ramesh and 2 others - Appellants

Vs

1. Peramana Saraswathi and 7 others - Respondents

Notice to Respondent R6, R7, R8

R6. Anumalasetty Subbaratnamma, W/o Late Venkateswarlu, R/o C/o. **J.Suresh Babu,** Saradamma Buildings, Upstairs, 3rd Cross, Opposite to Omsekthi Temple, Jalahalli West, K.GHalli, Bangalore-560015.

R7. Jayam Sulochana, W/o Suresh Babu, R/o. C/o. J.Suresh Babu, Sarada mma Buildings, Upstairs, 3rd Cross, Opposite to Omsekthi Temple, Jalahalli West, K.GHalli, Bangalore-560015.

R8. Amala Renuka, W/o Ramesh, R/o. Stonehousept, Nellore. SPSR Nellore District.

పై నెంబరు కేసులో అప్పిలెంట్స్ మీ మీద పైవారి కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **తేది-08-07-2025న** వాయిదా వేసియున్నారు. **అదేరోజు ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేని యెడల మీపై ఎక్స్‌పార్టీ తీర్మానించబడును.

ఇట్లు

శ్రీ పొట్లూరు శ్రీనివాసులు, బి.ఎస్‌సి., బి.ఎల్., అప్పిలెంట్స్ తరఫు న్యాయవాది, కావలి.